COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 23.10.2015
విజయవాడ

**రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి బస్‌ఛార్జీలు 10% పెంచడాన్ని సిపియం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణమే పెంచిన ఛార్జీలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నది. పెంచిన ఛార్జీలకు వ్యతిరేకంగా రేపు రాష్ట్ర వ్యాపితంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్ని శాఖలకు పిలుపునిస్తున్నది.**

ఛార్జీలు పెంచకుండా ఆర్‌టీసీ ఆదాయాలను పెంచుకునే ప్రత్యామ్నాయాల వైపు ప్రభుత్వం దృష్టి సారించాలని సిపియం డిమాండ్ చేస్తున్నది. ఆర్టీసి సరుకు రవాణా చేపట్టడం ద్వారా సాలినా వెయ్యికోట్ల రూపాయల అదనపు ఆదాయం వస్తుంది. గత 10 సంవత్సరాలుగా ప్రతిపక్షాలు, కార్మిక సంఘాలు, నిపుణులు మొత్తుకుంటున్నా ప్రభుత్వం నేటికీ సరుకు రవాణాకు ఆర్టీసికి అనుమతివ్వలేదు. చట్టవిరుద్ధంగా తిరుగుతున్న ప్రయివేటు బస్సుల అక్రమ రవాణావల్ల ఆర్టీసి సాలినా 1000 నుండి 1500కోట్ల ఆదాయం కోల్పోతున్నది. ప్రయివేటు బస్సుల అక్రమ రవాణాను అరికడితే ఛార్జీలు పెంచాల్సిన అవసరం లేదు. పైగా తగ్గించడానికి అవకాశాలు వుంటాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయినా రాష్ట్ర ప్రభుత్వం డీజిల్ ధరలను తగ్గించకపోగా 22.25% అమ్మకం పన్నుకు అదనంగా లీటరుకు 4రూపాయల చొప్పునా వ్యాట్ పరిసర రాష్ట్రాల్లో లేకపోయినా వసూలు చేస్తున్నది.

ప్రభుత్వ ఈ విధానాలే ఆర్టీసి ఆర్థిక ఇబ్బంధులకు కారణం తప్ప మరొకటి కాదు. ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకుండా దసరా పండగ తెల్లవారే ధరలు పెంచాలని నిర్ణయించడం ప్రజా వ్యతిరేక వైఖరి తప్ప మరొకటి కాదు. తక్షణం ఛార్జీల పెంపుదల ఉపసంహరించుకోవాలని సిపియం డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి